AP 4PG 26 10 2025 SUNDAY qxp_Layout 1 26-10-2025 08:30 AM Page 2



## తాడిపత్రిలో పత్తి కొనుగోలు కేంద్రం



యాడికి, అక్టోబర్ 25(అనంత ప్రభ)
భారతీయ పత్తి సంస్థ ద్వారా తాడిపత్రిలో మద్దతు ధరకే పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగినదని యాడికి మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా ఒక ప్రకటనలో తెలిపారు. పింజ పొడవును బట్టి ధర నిర్ణయించబడుతుందని, రైతులకు వారి ఆధార్ మరియు బ్యాంకు ఖాతా లింక్ అయిన ఖాతాకు డబ్బు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా నేరుగా పత్తి కొనుగోలు కేంద్రంలో పత్తిని అమ్మి మద్దతు ధర పొందగలరు. పంట నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే ఈ అవకాశం ఉంటుంది. పత్తి కొనుగోలు కేంద్రంలో పత్తి అమ్మదలచుకున్న రైతులు ముందుగా మీ మొబైల్లో కపాస్ కిసాన్ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని మీ వివరాలు నమోదు చేసి స్లాట్ బుకింగ్ చేసుకోవాలి, రైతులు మరింత సమాచారం కోసం సమీప రైతు సేవా కేంద్రంలో సంప్రదించగలరని వ్యవసాయ అధికారి తెలిపారు

## ఎస్ జి ఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభం




యాడికి, అక్టోబర్ 25(అనంత ప్రభ)
ఎస్ జి ఎఫ్ మండల పరిధిలో అండర్-17, అండర్-14 బాలురు, బాలికల మండల స్థాయి క్రీడా పోటీలు శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యాడికి నందు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. సీతా రామాంజనేయులు ప్రారంభించి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక అభివృద్ధికి తోడ్పడతాయని, క్రీడాస్ఫూర్తితో పాల్గొనాలని సూచించారు. ఈ పోటీలలో మండలంలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. మొత్తం సుమారు 125 మంది విద్యార్థులు వివిధ క్రీడా విభాగాల్లో తమ ప్రతిభను ప్రదర్శించారు. క్రీడల నిర్వహణలో ఉపాధ్యాయులు, క్రీడా అధికారులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు సహకరించారు. పోటీలు రెండు రోజుల పాటు కొనసాగనున్నాయని నిర్వాహకులు తెలిపారు.

## లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి, అక్టోబర్ 25(అనంత ప్రభ)
యాడికి మండలం రాయలచెరువు గ్రామంలోని లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి తెలిపారు. బోగలకట్ట గ్రామానికి చెందిన వెంకటరెడ్డి భార్య లక్ష్మీదేవి రెండో వర్ధంతి సందర్భంగా వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులు ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి మరియు ఆశ్రమంలోని వృద్ధులు వెంకటరెడ్డి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటరెడ్డి కుమారులు మరియు కూతుర్లు పాల్గొన్నారు

## చాముండేశ్వరి మహిళ బ్యూటీ పార్లర్




అనంత, అక్టోబర్ 25(అనంత ప్రభ)
అనంతపురం జిల్లా కేంద్రంలోని కళ్యాణదుర్గం బైపాస్ లో నందు ఉన్న చాముండేశ్వరి బ్యూటీ పార్లర్ నందు మహిళలకు ప్రత్యేక సౌందర్యంతో పాటు, మహిళల మరియు మహిళా యూత్ కు ప్రత్యేక వైద్య నిపుణులచే శిక్షణ గుర్తింపు పొందిన బ్యూటీ పార్లర్ ఉత్పత్తులతో ఎలాంటి సైడ్ ఎఫెక్ట్ లేకుండా అందరికీ అందుబాటులో ఉండే విధంగా శ్యామ్ బ్యూటీ పార్లర్ నందు ఫేస్ బ్లీచ్, హెయిర్ కట్స్, ఫెసియల్, వెక్సింగ్, త్రెడ్డింగ్, మేకప్, స్కిన్ కేర్, హయ్ బ్రోస్, స్పెషల్ హైడ్రా ఫేషియల్, పెడిక్యూర్,మేని క్యూ, వ్యాక్సిన్, ఫేస్ వెడ్డింగ్, మెహందీ, ప్రొఫెషన్ మేకప్, హెయిర్ కలర్, హెడ్ మసాజ్, సారీ డ్రాపింగ్,లలో బెంగళూరు, హైదరాబాద్ లాంటి పెద్ద నగర బ్యూటీ పార్లర్లో అత్యంత నైపుణ్యత అనుభవం కలిగిన ఎలాంటి సైడ్ ఎఫెక్ట్ లేకుండా అనంతపురం నగరంలోని కళ్యాణ్ దుర్గం బైపాస్ సర్కిల్లో మహిళల కోసం ప్రత్యేకంగా శ్యామ్ బ్యూటీ పార్లర్ పెట్టడం జరిగింది. అలాగే ఈ బ్యూటీ పార్లర్ నందు శిక్షణ పొందడానికి ఆసక్తిగల మహిళలకు మరియు మహిళ యూత్ కు ప్రత్యేక ట్రైనింగ్ కూడా ఇవ్వబడును. మరిన్ని వివరాలకు ఈ 7799175041 నంబర్ ను సంప్రదించగలరు




## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్‌సీపీ ప్రజా ఉద్యమం



యాడికి, అక్టోబర్ 25 (అనంత ప్రభ)
మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పర్యవేక్షణలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ఉద్యమాన్ని చేపట్టింది. ఈ క్రమంలో యాడికి మండల కేంద్రంలోని వైయస్సార్‌సీపీ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో వైసీపీ నాయకులు మాట్లాడుతూ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించడం వలన పేద, మధ్యతరగతి విద్యార్థులు వైద్య విద్యకు దూరమవుతారు. సామాన్య ప్రజలకు వైద్యం అందక ఇబ్బందులు తలెత్తే పరిస్థితులు ఏర్పడతాయి. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. ఈ నెల 28వ తేదీన తాడిపత్రి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి, సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేస్తామని. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై అవగాహన కల్పించేందుకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు నిర్మించబడ్డాయని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు బొంబాయి రమేష్ నాయుడు, వైసీపీ సీనియర్ నాయకుడు బాల రమేష్ బాబు, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ వెన్నపూస వెంకట్రామిరెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ ఎం సంజీవ రాయుడు, ఉపసర్పంచ్ కాసా చంద్రమోహన్, జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి, వైసిపి నాయకులు బ్రహ్మానంద రెడ్డి, కొమ్మ ప్రసాద్ రెడ్డి, రుక్మానంద రెడ్డి, చందన వెంకటరామిరెడ్డి, కేశవరెడ్డి, రామకృష్ణరెడ్డి, మోపిరెడ్డి, నారాయణ రెడ్డి, పద్మనాభ రెడ్డి, రంగస్వామి, గుంత తిరుపతి, చిట్టెం రెడ్డి బాలరెడ్డి, చిక్కేపల్లి ఆశోక్, నిట్టూరు జయకృష్ణ, వడ్డే రామాంజి తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బత్తలపల్లి మండలంలో పత్యాపురం - పత్యాపురం తండా బిటి రోడ్డును ప్రారంభించిన మంత్రి సత్యకుమార్ యాదవ్



బత్తలపల్లి, అక్టోబర్ 25(అనంత ప్రభ)
ధర్మవరం నియోజకవర్గం, బత్తలపల్లి మండలంలోని డి. చెర్లోపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో పత్యాపురం గ్రామం నుండి పత్యాపురం తండా వరకు నిర్మించిన కొత్త బిటి రోడ్డును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్యా శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ,.... స్వతంత్రం వచ్చినప్పటినుండి రహదారి లేక ఇబ్బందులు పడుతున్న పత్యాపురం గ్రామం మరియు పత్యాపురం తండా ప్రజల అవసరాల నిమిత్తం ఈ బిటి రహదారి నిర్మించి, ప్రజల వినియోగానికి అందించడం నాకు ఆనందంగా ఉంది. ఈ రహదారి మొత్తం పొడవు 1060 మీటర్లు ఉండగా, ₹85.00 లక్షల అంచనా వ్యయంతో పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్మాణం పూర్తి చేయబడింది. పత్యాపురం గ్రామం నుండి పత్యాపురం తండా వరకు ఈ బిటి రహదారి చాలా కాలంగా గ్రామ ప్రజల ఆకాంక్షగా ఉండేది. ఇప్పుడు ఈ రహదారి నిర్మాణం పూర్తికావడంతో తండా ప్రాంత ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయి. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం మా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రతి గ్రామానికీ నాణ్యమైన మౌలిక వసతులు అందించేందుకు కట్టుబడి ఉంది, అని మంత్రి తెలిపారు. అదేవిధంగా గ్రామీణాభివృద్ధి అనేది మా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం యొక్క ప్రాధాన్యత. ధర్మవరం నియోజకవర్గంలో ప్రతి గ్రామం అభివృద్ధి దిశగా ముందుకు సాగేందుకు పంచాయతీరాజ్ శాఖ, స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు సమన్వయంతో కృషి చేస్తున్నారు. ప్రజలకు ఉపయోగకరమైన రహదారులు, తాగునీరు, విద్యుత్, ఆరోగ్య సదుపాయాలు అందించడం మా ప్రధాన ధ్యేయం, అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేష్, సర్పంచు రమాదేవి, బిజెపి బత్తలపల్లి మండల అధ్యక్షులు భాస్కర్, టిడిపి బత్తలపల్లి మండల కన్వీనర్ నారాయణరెడ్డి, డి. చెర్లోపల్లి నారాయణస్వామి, ఉప సర్పంచ్ సత్యం, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్, మేడ సారి అశోక్, కూటమి నాయకులు కూటమి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో స్వదేశీ చైతన్యముపై అవగాహన





యాడికి, అక్టోబర్ 25(అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రములోని విజన్ హై స్కూల్ నందు ఖాదీ మహోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థుల కోసం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ విశ్వనాథ్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి ఇస్మాయిల్, విశాలాక్షి ఖాది సిల్క్ గ్రామీణ సంస్థ కార్యదర్శి గుండా నారాయణస్వామి, డాక్యుమెంట్ రైటర్ జూటూరు అబ్దుల్ రజాక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖాదీ మరియు స్వదేశీ వస్తువులను కొనడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయవచ్చని, క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థానాలను సాధించాలని, తల్లిదండ్రులను గౌరవించడం ద్వారా వ్యక్తిత్వం, నైతిక విలువలను పెంపొందించడం అవుతుందని తెలిపారు. అనంతరం ఖాదీ ఉత్పత్తులపై అవగాహన, విద్యార్థులలో స్వదేశీ చైతన్యాన్ని పెంపొందించే స్రవంతి కార్యకలాపాలు నిర్వహించారు. ఈ ఖాదీ మహోత్సవ కార్యక్రమం, విద్యార్థుల్లో స్వదేశీ చైతన్యం, క్రమశిక్షణ మరియు గౌరవం కోసం ఒక ప్రేరణాత్మక వేదికగా నిలిచిందని పలువురు వక్తలు తెలిపారు.

## పిఏబిఆర్ డ్యామ్ నుండి దిగువునకు నీటి విడుదల



కూడేరు, అక్టోబర్ 25 (అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని కొర్రకోడు పెన్నాహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి శనివారం రోజున దిగువకు నీటిని విడుదల చేశారు. పీఏబీఆర్ డ్యామ్ రిజర్వాయర్ లెవెల్ 443 మీటర్ల కౌంటర్ పూర్తి నీటి సామర్థ్యం 11.100 టీఎంసీలు, లింక్ ఛానల్ ద్వారా 150 క్యూసెక్కులు, హంద్రీనీవా ద్వారా 400 క్యూసెక్కులు మొత్తం కలిపి 550 క్యూసెక్కులు చేరుతుండగా, కుడి కాల ద్వారా 35 క్యూసెక్కులు, విద్యుత్ కు 105 క్యూసెక్కులు, త్రాగునీరుకు 55 క్యూసెక్కులు, వృధా నీరు 25 క్యూసెక్కు మొత్తం కలిపి 220 క్యూసెక్కులు దిగివకు వెళ్తుండగా నాల్గవ గేట్ ద్వారా 300 క్యూసెక్కులు దిగునకు వదిలినట్లు పీఏపీఆర్ డ్యామ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటరమణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ ఇంజనీర్ పి .సుధాకర్ రావు, డిప్యూటీ సూపర్డెంట్ ఇంజనీర్ బి. పెంచలయ్య, అసిస్టెంట్ ఇంజనీర్ ముత్యాలప్ప, గంగమ్మ, లక్ష్మీదేవి, రేణుక , తదితరులు పాల్గొన్నారు.

## అనంతకు 'సంతకాల సేకరణ' ప్రతుల అందజేత



అనంతపురం, అక్టోబర్ 25(అనంత ప్రభ)
కూటమి కుట్రల్లో భాగంగా రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజ్ లను ప్రైవేటీకరణ చేసే నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైయస్సార్ సీపీ ఆధ్వర్యంలో చేపట్టిన 'కోటి సంతకాల సేకరణ' కార్యక్రమంకు రాష్ట్ర వ్యాక్తంగా ప్రజల్లో విశేష స్పందన వస్తోంది. అందులో భాగంగా అనంతపురం నగరంలో వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్ సీపీ నాయకులు సంతకాల సేకరణ కార్యక్రమం ముమ్మరంగా చేస్తున్నారు. తొలి విడతగా 31వ డివిజన్ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలుమూరు శ్రీనివాస్ గారితో కలిసి సంతకాల ప్రతులను వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి గారికి సమర్పించారు.

## జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ నందు డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టుల భర్తీ కొరకు నోటిఫికేషన్

అనంతపురం, అక్టోబర్ 25(అనంత ప్రభ)
జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ నందు ఏప్రిల్ మాసము నందు డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టుల భర్తీ కొరకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని వీటికి సంబంధించి ధరఖాస్తు చేసుకున్న వారిలో హర్హత గలవారిని గుర్తించడం జరిగిందని చివరిగా వీరికి కంప్యూటర్ ప్రొఫిషియన్సీ టెస్ట్ ఈ నెల 28/10/2025 న ఉదయం 9 గంట లకు స్థానిక జె.యన్ .టి .యు యూనివర్సిటీ నందు అనంతపురం సెంట్రల్ కంప్యూటర్ సెంటర్ నందు కంప్యూటర్ పరీక్షకు హాజరు కావాలని , హాజరు కానివారిని అనర్హులుగా పరిగణించబడుతుందని డి యం ఎచ్ ఓ తెలిపారు. హర్హత కలిగి పరీక్షకు హాజరు కావలసిన అభ్యర్థుల జాబితా జిల్లా అధికారిక వెబ్ సైట్ https://ananthapuramu.ap.gov.in ను సంప్రదించ గలరని కంప్యూటర్ పరీక్షలో పది మార్ప్ కు అధిక మార్కులు సాధించిన వారిని గుర్తించి నియామక పత్రము అందించడం జరుగుతుందని ఇందులో ఏ వైన అనుమానాలు ఉంటే జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి అనంతపురం కార్యాలయం నందు సంప్రదించా లని ఒక ప్రకటనలో డి యం ఎచ్ ఓ డా ఈ బీ దేవి ఒక ప్రకటనలో తెలిపారు .

## నేడు ఎస్ ఎల్ ఈరలకప్ప పర్యవేక్షణలో జరగనున్న రచ్చబండ కార్యక్రమం



గుడిబండ, అక్టోబర్ 25(అనంత ప్రభ)
ప్రియతమ నాయకులు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గౌరవ శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గం సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలకప్ప పర్యవేక్షణలో జరగనున్న రచ్చబండ కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగింది .

గుడిబండ మండలంలోని 16 పంచాయతీలకు ఇంచార్జీలుగా ఉన్న వారు వారికి కేటాయించిన పంచాయతీలలో వైయస్సార్ పార్టీ రచ్చబండ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకుని ఆ రచ్చబండ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీలో ప్రైవేటీకలను ఆపాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం "కోటి సంతకాల"కార్యక్రమాన్ని ఆదివారం జరిగే రచ్చబండ కార్యక్రమం లో సంతకాల స్వీకరణ చేయాలని ఆదేశించడం జరిగింది .

దయచేసి గుడిబండ మండలంలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు జెడ్పీటీసీ, ఎంపీపీ , వైస్ ఎంపీపీ లు , సర్పంచులు ఎంపిటీసీలు మండల కమిటీ సభ్యులు నియోజకవర్గ అనుబంధ విభాగం అధ్యక్షులు రాష్ట్ర నాయకులు నాయకులు మాజీ కార్పొరేషన్ డైరెక్టర్లు మండలంలోని సీనియర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆదివారం మీ మీ పంచాయతీ పరిధిలో రచ్చబండ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకుని ఒక పంచాయతీ నుండి రెండు ఫోటోలు తీసి మండల పార్టీ అధ్యక్షుడి నెంబర్ 9490434813 కు పంపవలసిందిగా ప్రతి ఒక్కరిని కోరుకొంటున్నాను .

## శ్రీ ఋషి శృంగ మహాముని శ్రీ రంగరాయల వారి 17శనివారం పూర్తి



శింగనమల, అక్టోబర్ 25(అనంత ప్రభ)
శింగనమల క్లాస్ లో శ్రీ ఋషి శృంగ మహాముని శ్రీ రంగరాయల వారి 17శనివారం పూర్తి చేసుకున్న సింగనమల క్రాస్ లో సింగనమల సింగనమల నియోజకవర్గ స్వామి వారి భక్తులు ప్రజల ఆశీస్సులతో 17 వారాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వామివారి భక్తులందరికీ స్వామివారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు జె రామ్ చరణ్ యాదవ్ మాట్లాడుతూ ఈరోజు అన్నదానానికి స్వామి వారి భక్తులు

ఇంటి దేవుడైన వంటి శ్రీ ఋషి శృంగ మహాముని శ్రీ రంగరాయల వారి జ్ఞాపకార్థం అన్నదానానికి బెల్లం, కందిపప్పు అందించారు స్వామివారి భక్తిశ్రద్ధలతో పెద్ద జలాలపురం గ్రామానికి లక్ష్మణ్ నారాయణ కుటుంబ సభ్యులు సమేతంగా స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం స్వామి వారి సన్నిధిలో పెద్ద జలాలపురం లక్ష్మీనారాయణ
నా కుటుంబ సభ్యులకి కు శాలువా కప్పి స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు వారి కుటుంబ సభ్యులందరికీ స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరారు రామ్ చరణ్ యాదవ్

స్వామి వారి జ్ఞాపకార్థం 17వ శనివారం అన్నదాన కార్యక్రమానికి సహకరించినందుకు భక్తులందరికీ స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా వారి కుటుంబ సభ్యులందరికీ స్వామివారి ఆశీస్సులు ఉండాలని ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు స్వామివారి భక్తులు
శ్రీ ఋషి శృంగ మహాముని శ్రీ రంగరాయల స్వామివారి ఇరువురి జ్ఞాపకార్థంగా ఈ కార్యక్రమానికి 17 వరాలు. స్వామివారి భక్తుడు అన్నదనానికి గోవిందరాయునిపేట ఏ కుల కూరగాయలు మండి అది కూరగాయలు, అందిస్తున్నారు అలాగే అనంతపురం భాస్కర్ రాయల్ మండివారు పచ్చిమిరపకాయలు అందిస్తున్నారు, అలాగే రేఖలకుంట గ్రామానికి చెందిన వారు ఆకుకూరలు, అందిస్తున్నారు స్వామివారి భక్తులు పెద్దమట్లగుంది గ్రామానికి చెందిన సుదర్శన్ యాదవ్ అన్నదాన కార్యక్రమానికి పాత మరోక నుండి కొత్త రోడ్ల వరకు డ్రిప్పు వైరు ఒకట సహకరించినందుకు వారికి స్వామివారి సన్నిధిలో సెల్వ కప్పి స్వామివారి చిత్రపటాన్ని అందించారు స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు రామ్ చరణ్ యాదవ్ అలాగే అన్నదానానికి గోవిందరాపేట గ్రామానికి చెందిన వడ్డే నారాయణస్వామి పెరుగు అందించారు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు సింగనమల ఎంపీడీవో భాస్కర్ రాయల్ పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో, పెద్ద తిరుపతయ్య, పెద్ద వెంకటప్ప ,మంగళ ఆదినారాయణ టైలర్ రామకృష్ణ చిన్న జలాలపురం ఎర్రప్ప, పత్రా ప్రసాద్ శీన,
రాజు పలు గ్రామా ప్రజలు మండల ప్రజలు

సింగనమల శివపురం , బండమీదపల్లి చక్కరాయిపేట, పెద్దమ్మట్లు ఉంది నాయనవారిపల్లి సులకం చెరువు గోవింద్ పేట శోధన పల్లి పోతురాజు కాలవ గ్రామం జూలా కాలవ మండల జిల్లా రాష్ట్ర అనేక రాష్ట్రాలు వారు అన్నదాన కార్యక్రమం లో పాల్గొని స్వామివారి దర్శించుకున్నారు